ChimataMusic.com
Patha Patala Parnasala

# కీరవాణీ.. చిలకలా కొలికిరు పాడవేమే.. వలపులే తెలుపగా

చిత్రం: అన్వేషణ (1985)

పాడినవారు: బాలు, జానకి

సంగీతం: ఇళయ రాజా

గీత రచయిత: వేటూరి

---

పల్లవి:

ఆ నిసరిసని.. ఆ హా హా

ఆ రిదమగమరి.. ఆఆఆ ఆఆఆఆ

పదగ రిసరి సని.. ఆ హా హా

గ నిసమ గమ రి

పద సని ని నిస గగ గరి మమ మగ ప

స ని ద ప మ గ రి స ని

ChimataMusic.com
Patha Patala Parnasala

కీరవాణీ.. చిలకలా కొలికిరు పాడవేమే.. వలపులే తెలుపగా

విరబూసిన ఆశలు.. విరితేనెలు చల్లగా

అలరులు కురిసిన ఋతువుల తడిసిన మధురస వాణి..

కీరవాణీ.. చిలకలా కొలికిరు పాడవేమే.. వలపులే తెలుపగా

చరణం 1:

గరిగ సమగ పని.. సరిగ రిగస నిగ

ఈ పూలలో అందమై.. ఈ గాలిలో గంధమై

నా తోటలో చైత్రమై.. ఈ బాటనే నడచిరా

నీ గగనాలలో నే చిరుతారనై

నీ అధరాలలో నే చిరునవ్వునై

స్వరమే లయగా ముగిసే

కలలిక కలవక.. స్వరముల గతియిక గమకము తెలియకనే

కీరవాణీ.. చిలకలా కలకలా పాడలేదు.. వలపులే తెలుపగా

ఇల రాలిన పువ్వులు.. ఎద జల్లిన తావుల

అలికిడి ఎరుగని పిలుపుల అలిగిన మంజులవాణి

కీరవాణీ.. చిలకలా కలకలా పాడలేదు.. వలపులే తెలుపగా

<u>చరణం 2:</u>

నీ కన్నుల నీలమై.. నీ నవ్వుల వెన్నెలై

సంపెంగల గాలినై.. తారాడనా నీడనై

నీ పవనాలలో నే తొలి ప్రాసనై

నీ జవనాలలో జాజుల వాసనై

ఎదలో ఎదలే కదిలే..

పడుచుల మనసుల.. కుంజర సుఖముల.. పలుకులు తెలియకనే

ChimataMusic.com
Patha Patala Parnasala

కీరవాణీ.. చిలకలా కలకలా పాడలేదు.. వలపులే తెలుపగా

విరబూసిన ఆశలు.. విరితేనెలు చల్లగా

అలరులు కురిసిన ఋతువుల తడిసిన మధురస వాణి..

కీరవాణీ.. చిలకలా కొలికిరు పాడవేమే.. వలపులే తెలుపగా